సాగర స్పర్శతో సూర్యుడికి అలసట తీరి, ప్రాణం లేచివచ్చినట్లు అనిపించింది.

గురువుగారు, గురువుగారు ఒక్క క్షణం ఆగండి అని సారధి హెచ్చరించాడు.

సూర్యుడు ఒక్కసారి సముద్రతీరం వంక చూశాడు. ప్రొద్దువాలిపోయిన ఒక పండు ముదుసలి సూర్యుడికి అంజలి ఘటించి.

పశ్చిమ దిక్కున పగడమయ్యే
ప్రత్యక్ష నారాయణా
నీ పగడాల రంగు మరువలేనయ్యా.
ఎంత చూచినా ఎన్నెన్ని జన్మలు చూసితే
ఈ మనసు నిండేనయ్యా:
మమ్ము వదిలి కనుచాటు కాబోకు
ప్రత్యక్ష నారాయణ " అంటూ పాడుతున్నాడు.

సూర్య భగవానుడు ఒక్కక్షణం చిరునవ్వుగా అతనివంక చూశాడు.

సారధి గడియారం వంక చూసుకుని

"టైమ్ ఫర్ సన్ సెట్టింగు సర్" అని అన్నాడు.

సూర్యుడు పశ్చిమ సాగరంలోకి అస్తమిస్తూ వడ్డునున్న భక్తుడితో మిగతా చరణాలు వినడానికి "రేపు మళ్ళీ వస్తా" అంటూ సాగరంలోకి అదృశ్యమైనాడు.

## సంకల్పం

చాలాసార్లు అనిపించేది ఒక్కసారి ఆ వూరు వెళ్ళివద్దామని

కాని ...

ఎన్నిసార్లు ప్రయత్నంచేసినా ఏదో అనుకోని అవాంతరం రావటం ఆ ప్రయాణం అక్కడకు వాయిదాపడటం జరిగేది.

మనస్సుకి కష్టం వేసేది. పిలచిన వాళ్ళ దగ్గరనుంచి చాలా నిష్ఠూరాలు వచ్చేవి. నిందలు వచ్చేవి.

రోజులు, వారాలు, నెలలు చివరకు సంవత్సరాలు గడిచాయి.

అయినా ఆ వూరు వెళ్ళడం పడలేదు. కాని ఈసారి వెళ్ళక తప్పలేదు.

ఎందుకంటే, ఆనాటి టపాలో వచ్చిన వుత్తరం వల్ల రెండు విచిత్రమైన విషయాలని తెలిపింది.

మొదటిది ఆ ఉత్తరం స్వామినాధన్ దగ్గరనుంచి రావటం.

రెండవది ఆ ఉత్తరంలో కమలని గురించిన విశేషాలు వుండటం.

ఉత్తరం మొదలుపెట్టడమే నాందీ ప్రస్తావన లేకుండా సాగింది.

"అనుకోకుండా యీవూరు వచ్చాను.

అంతకంటే అనుకోకుండా నీ గరల్ ఫ్రెండ్ కమలని కలుసుకున్నాను.

కలుసుకోకపోతే చాలా సంతోషించే వాడిని. కాని -

సృష్టిలో తీయనిది స్నేహమేనని నాకు తెలుసు -

అందులోను నా ప్రాణస్నేహితుని ప్రాణేశ్వరితో పరిచయం స్నేహం ....
అందులోను అనుకోకుండా అకస్మాత్తుగా !!
మామూలు పరిస్థితులలో అయితే యీ సంఘటన.
మరువలేని మరువరాని మధురస్మృతిగా మిగిలిపోయేదే ...
నువ్వన్నట్టు - అంతులేని ఆనందంగా మిగిలిపోయేదే !
కాని - `

యీ పోలీసువాడికి, కవిత్వానికి వెయ్యి ఆమడల దూరం అని మన యిద్ద తెలుసు.

అందుకనే నా ధోరణి నీకు ఆశ్చర్యం కలిగించిందంటె అందులో ఆశ్చర్యంక అబ్బురం కాని లేదు.

ఇరవై నాలుగు గంటలు, జాగృతి సుషుప్తిలో - స్వప్నంలో వాస్తవంలో నేరా నేరస్థులని చూసే మా జాతి అందులో ముఖ్యంగా నాకు. ఈ రోజున ధోరణి ఇల్లా ఉందే ... మన స్నేహితుడు స్పృహలో వున్నాడా లేదా... లేకపోతే... అంటూ ఆలోచిస్తూ వుంట నాకు తెలుసు ...

నేను బాగా స్పృహలో వుండే యీ వుత్తరం రాస్తున్నాను.

నీకు ఉత్తరం రాద్దామని కూర్చోగానే నామనస్సులో మెదిలిన ఆలోచన చెప

మనవాడికి ఉత్తరం రాసి ఎంతకాలం అయిందా అని ... అప్పుడు ఇంకొక ఆలో కూడా వచ్చింది.

ఈ ఇరవై అయిదు సంవత్సరాలలో నేను నీకు రాసిన ఉత్తరాలు ఎన్ని అని
వేళ్ళమీద లెక్కపెట్టడం మొదలుపెట్టా, లెక్క పూర్తి అయింది.
కాని
ఒక చెయ్యి మిగిలిపోయింది.

మొట్టమొదటిసారిగా నీకు ఉత్తరం రాద్దామని కలం చేతపట్టుకున్నా- మయ బ్రహ్మాండమైన కోలాహలంగా వుంది వూరంతా కాంగ్రెసు జండాలతో అలంకరించబడివు

ఈనాడు తారీఖు ఎంత అని క్యాలెండర్ వంక చూశా జనవరి 26 1950.

స్వతంత్ర భారతదేశం ఈనాటి నుంచి రిపబ్లిక్ కాబోతోంది అని రేడియో ప్రముఖ వ్యాఖ్యాత చెబుతున్నాడు.

కొద్ది క్షణాలలో మన దేశానికి మొదటి రాష్ట్రపతిగా బాబూ రాజేంద్రప్రసాద్ ప స్వీకారం చెయ్యబోతున్నారు.

అంకెలు వారాలు దాటి నాచూపు యింకా పైకి వెళ్ళింది. పూజ్య బాపూ, రాజేం ప్రసాద్ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూలు క్యాలెండరులోంచి నా వంక చూస్తున్నారు.

పండిట్‌జీ ఎర్రగులాబి, గాంధీ తాత బోసి నవ్వు, రాజేంద్రప్రసాద్ ముతక ఖద్ద కోటు, నా వంకనే చూస్తున్నాయి.

ఆ చిత్రం వంక అలా ఎంతసేపు చూస్తూ కూర్చునేవాడినో -
కాని
పట్టపగలు పక్క యింట్లోంచి వచ్చిన చావుకేక విని అటు పరుగెత్తాను.

మేము అక్కడికి వెళ్లేసరికే ఒక అభాగ్యురాలి కథ కంచికి వెళ్ళింది - భార్య శీలాన్ని శంకించిన ఒక త్రాగుబోతు భర్త - భార్యకు మరణశిక్ష అమలు పరిచాడు.

అంతేకాదు, రొమ్ము విరుచుకుని ధైర్యంగా నిలబడి - నెత్తురుతో తడిసిన కత్తి మావంక ఘుళిపిస్తూ రంకెపెట్టాడు.

"నా పెళ్ళాం ... నా ఇష్టం ... కొట్టుకుంటాను ... చంపుకుంటాను!" ఇందరు ధైర్యవంతులం ఒక్క అడుగు ముందుకు వెయ్యలేక పోయాము.

ఎవడి ప్రాణం వాడికి చాలా విలువైనదిగా కనిపించింది.

కాని....

ఎక్కడనుంచి వచ్చిందో మెరుపులాగా వచ్చింది- ఒక ముసలమ్మ- ఈ మగమహారాజులని చూసి యీసడింపుగా "ఛీ" అన్నది. నేలకూలిన సాటి ఆడదాన్ని చూసి కన్నీరు మున్నీరు అవుతూనే అడుగు ముందుకు వేసింది.

ఒక హత్య చేసేదాకానే భయం - తరువాత అంతా ధైర్యమే! మనిషిని రెండు సార్లు ఉరి తీయలేరుగా- అదే ఆ మానవుడి అహంభావం, ముసలమ్మవంక గ్రుడ్లవురిమి వురిమి చూస్తున్నాడు-

ముసలమ్మ రంకెలు వెయ్యలేదు, పెడబొబ్బలు పెట్టలేదు. సహజంగా, శాంతంగానే అన్నది.

"మహా ఘనకార్యం చేశావుగా- దేంట్లో నన్ను పడిచావు"

"అవ్వా!" అంటూ రంకెపెట్టి అడుగు ముందుకు వేశాడు. కత్తి ఉన్న చెయ్యి పైకి లేచింది.

కాని !

అవ్వ నేలకూలలేదు - కత్తి దూరంగా వెళ్ళిపడ్డది.

"అది నన్ను ఎప్పుడో చంపేసింది అవ్వా" అంటూ ముఖం రెండు చేతలలో కప్పుకుని ఏడవటం మొదలుపెట్టాడు.

కత్తి చేతిలో లేదుగా - మాకు ఇహనేం భయం- అడుగు ముందుకు వేశాం - వెర్రి అవేశంతో - పట్టరాని కోపంతో -

మా అందరి మనసుల్లో ఆలోచన ఒకటే వీడిని చంపెయ్యాలి-కండలు కండలుగా చీల్చి కాకులికి గ్రద్దలకు వెయ్యాలి...

ఎవరిదో పిలుపు విని వెనక్కి తిరిగి చూశా. మా ఇంటి గుమ్మంలో కమల నిలబడి వుంది.

ఇంట్లో పాదం పెట్టాను.

రేడియోలో రాష్ట్రపతి ప్రసంగం వస్తోంది.

కమల నా దగ్గరకు వచ్చింది.

"ఒక చిన్న సహాయం చేసి పెడతావా" అని అడిగింది.

"తప్పకుండా, ఏం కావాలో చెప్పు"

"రామానికి వెంటనే ఉత్తరం రాయి."

"ఏమని?"

"మానాన్నగారు నాకు వేరే సంబంధాలు చూస్తున్నారని..."

"ఇంకా ఏం రాయమంటావు?"

"వెంటనే ఇక్కడకు రెక్కలు కట్టుకుని వ్రాలమని."

నీకూ ఆనాడే టెలిగ్రాం ఇచ్చాను, ఉత్తరం కూడా రాశాను.

చాలారోజుల తరువాత అత్తవారింటికి వెడుతూ కమల నాతో ఒక మాట అన్నది.-

మన ఇద్దరికీ జీవశాస్త్రం రాదు...

ఎందుకని?

రెక్కలు పక్షులకుంటాయిగాని మనుషులకెక్కడియినా వుంటాయా? అందుకనే మనం వాలమనగానే వాళ్ల రెక్కలు కట్టుకుని వాలలేదు.

నేనేం మాట్లాడలేదు.

"రామానికి రెక్కలు వుంటే బాగుండేది కదూ" అని అంది.

"రెక్కలు శరీరానికి కాదు. హృదయానికి వుండాలి" అని నేను అన్నాను.

"నీకు హృదయం లేదని కమల రాయమన్నదని రామానికి ఉత్తరం రాయి" అని అంది.

కమల అత్తవారింటికి వెళ్ళిపోయింది. నీకు వుత్తరం రాద్దామని కూర్చున్నా... కాని

ఏ వూరు రాయను? ఏ అడ్రసుకు రాయను. ఎలక్షన్స్ హడావిడిలో నువ్వు చేస్తున్న ప్రచారం గురించి పేపర్లలో చదువుతూనే వున్నా- నీ ఫోటో చూస్తూనే వున్నా,

మొదట్లో వంటరిగా కనిపించిన నీ ఫోటో తరువాత జంటగా కనిపించడం మొదలుపెట్టింది.

నిన్నూ నీ పనులని మెచ్చుకునే ఒక వ్యక్తి కూడా ఆ ఫోటోలలో కనిపించడము మొదలుపెట్టింది.

నేను నీకు రాసిన ఉత్తరానికి నాకు సమాధానం ఆవిడ దగ్గరనుంచి వచ్చింది.

"దేశ సేవలో సర్వస్వం ధారపోస్తున్న నీ అమూల్యకాలాన్ని ఇటువంటి ఉత్తరాలతో వ్యర్థం చెయ్యవద్దనీ"

ఆ రోజున ఒక్కక్షణం అనిపించింది నడి బజారులో నిన్ను నిలపెట్టి కొరడా దెబ్బలు కొడదామని - మనం నాగరికులం - ప్రజాసామ్యంలో బ్రతుకుతున్నవాళ్ళం- ఇష్టం లేనపుడు, కోపం వచ్చినప్పుడు కొరడా దెబ్బలు కొట్టగల అధికారం లేనివాళ్ళం.

అందుకని ఏం చేశాను?

నీ అడ్రసుని మనస్సులోంచి చెరిపివేశాను-పుస్తకంలోంచి చింపివేశాను.

నీకు జన్మలో ఉత్తరం రాయకూడదని అనుకున్నాను. అంతేకాదు-నువ్వున్న పరగణాలో వుండకూడదని అనుకున్నాను.

దూరంగా... చాలా దూరంగా వెళ్ళిపోయాను....

మళ్ళీ నీకు ఉత్తరం రాయక తప్పలేదు, నీ అడ్రసు గురించి నాకు బెంగలేదు. ఉత్తరం నీకు చేరదేమోననే భయం లేదు, నువ్వు యీనాడు జగమెరిగినవాడివి. నీకు

ఊరు అక్కర్లేదు- అడ్రసు అక్కర్లేదు, "శ్రీ రామం, దేశసేవకుడు, ఇండియా" అని రాస్తే చాలు. ఉత్తరం అఘమేఘాల మీద నువ్వు ఎక్కడవున్నా సరే. ఏ దేశంలో వున్నా సరే రెక్కలు కట్టుకుని నీ పాదాలచెంత వ్రాలుతుంది ....

ఈసారి ఉత్తరం నిన్ను అభినందిస్తూ రాశాను. నువ్వు సాధించిన లక్ష్యాలు, చేరిన శిఖరాలను గురించి కాదు... నీ మారుటి సోదరుల ఆస్తిని చేజిక్కించుకున్నందుకు కాదు. నీకు కూడా హృదయం వుందని అందులో ఏదోమూల స్వార్థానికి కూడా ఇంకా రవ్వంత స్థానం వుందని- నీమనస్సులో కూడా మమతల వూయల వుందని వలపుల మల్లెల మాల వుందని- నీతో కలిసి ఏడడుగులు నడిస్తే తన కల నిజమవుతుందని నిన్ను నమ్మి, మనసారా ప్రేమించిన వ్యక్తి ఇంటిని నువ్వు వేలంపాటలో కొని- వాళ్ళని నడి బజారు పాలు చేయడమే కాకుండా ... ఆ ఇంట్లోనే నువ్వు అమ్మాయిల వ్యాపారం చేస్తున్నావని విని ఆవేశం అణుచుకోలేక, ఉద్రేకంతో నీకు ఉత్తరం రాద్దామని కలం చేపట్టాను. నిన్ను తలుచుకొంటే కన్నీరు ఆగలేదు... ఆనాడు నా కన్నీరులో భాగం పంచుకునేవారు చాలా మంది ఉన్నారు. ప్రపంచకంలో హృదయమున్న వాళ్ళంతా ఆనాడు రోదిస్తున్నారు. నువ్వు చేస్తున్న పనులని చూసి కాదు- వాళ్ళ కన్నీరు.

నా స్నేహితుడు సర్దార్ లఖన్‌సింగ్ మేరు పర్వతమంతటి మనిషి- చంటి పిల్లవాడిలాగా ఏడుస్తూ నా గదిలోకి వచ్చాడు.

"ఏం జరిగింది" అని అడిగాను.

"మన ప్రియతమ నాయకులు- పండిట్ జవహర్‌లాల్ అమరులయ్యారు" అని అన్నాడు.

ఆ దుఃఖంలో, ఆ ఆవేదనలో, నిన్ను అసహ్యించి, ద్వేషించే ఓపిక కూడా నాకు లేకుండా పోయింది.

జుగుప్సతో, అసహ్యంతో నిండవలసిన ఉత్తరం ఒక వాక్యంతోనే ముగిసింది - "దైవమే నిన్ను క్షమించాలి"

ఈ ఉత్తరానికి చాలా రోజుల తరువాత నీ దగ్గరనుంచి సమాధానం వచ్చింది. బహుశ నీకు తెలియకపోవచ్చు - నాకు నువ్వు రాసిన మొదటి ఉత్తరం కూడా అదే - ఎంత క్లుప్తంగా ఎంత పదునుగా వుంది నీ సమాధానం.

"చెడునే కాదు ఇతరుల్లోని మంచి ప్రగతిని చూడటం నేర్చుకో - నీ మిత్రుని కలిమిని చూసి గర్వపడు- అసూయపడకు- దైవమే నిన్ను కూడా రక్షిస్తాడు."

చాలా రోజులు ఈ వుత్తరం గురించి ఆలోచిస్తూ కూర్చున్నాను.

నీ ప్రగతిని గురించి ఒకటికి పదిసార్లు పరిశోధించాను, పెద్ద మనుష్యులం అనుకునే వాళ్ళందరి జాతకాలు మా దగ్గర తప్పక వుంటాయి.

మాకల్లా ఒకటే ధైర్యం. ఒకటే నమ్మకం - ఏదో ఒకనాడు నీ పొగరుబోతుతనమే నీ చేత తెలివి తక్కువ పని చేయిస్తుంది, ఆనాడు నీకు సంకెళ్ళతో స్వాగతం ఇవ్వడానికి మేము సంతోషంగా ఎదురుచూస్తూవుంటాము.

నువ్వు చేస్తున్న పనులు చూస్తూంటే అనుక్షణం పెరుగుతున్న నీ పరపతి, అండదండలు గమనిస్తే చిన్ననాటి నీ చెలికాడుగా ఒక్క క్షణం గర్వం కలిగేది. మరుక్షణం

పోలీసు అధికారిగా నీమీద కోపం వచ్చేది. వలకు దూరంగా పారిపోయే చాపలాంటి నీ తెలివితేటల్ని తలచుకుంటే నిజం చెప్పాలంగే యీర్ష్య కూడా కలిగేది -

కాని- నువ్వు యీనాడు చిన్నచేపని కాదు. నీమీద గాలం వెయ్యడానికి దగ్గరకు వచ్చే పడవని అవలీలగా గాలిల్లోకి ఎగరకొట్టగల తిమింగలానివి. ఇనుప తెరలను సైతం నీ కొరలతో చీల్చగల భయంకరమైన సొరమీనువి.

నీ కోరలలో ఏడి నలిగి నశించిపోయిన వాళ్ళు నీ కెప్పుడైనా గుర్తు వస్తుంటారా కలలోనైనా కనపడుతుంటారా?

కనపడితే నువ్వు నిద్దర పోలేవు, ఇటువంటి పనులు చెయ్యలేవు.

అందుకనే నువ్వు ఎవ్వరిని చూడవు ఎవ్వరికీ ప్రత్యక్షంగా కనపడవు.

నీ మనుగడ అంతా నీ నల్ల అద్దాల వెనుకనే.

స్మగ్లర్‌గా నీ పేరు పేపరులో ప్రకటించిన రోజున- నీ ఆచూకీ తెలిపినా, నిన్ను పట్టి యిచ్చినా వేలకు వేలు నీ ప్రాణానికి గవర్నమెంటు వెలగట్టి- వూరు వూరునా, వాడ వాడనా నీ నామరూపాలు ప్రచారం చేసిన రోజున-ఎందరి ఇళ్ళల్లో దీపావళి చేసుకున్నారో నీకు తెలుసా?

బహుశ నీకు తెలుసుకునే ధైర్యం లేకపోవచ్చు. అవసరం లేకపోవచ్చు.

కాని- ప్రమిదలలో నూనెచాలక ఆదీపాలు ఎక్కువసేపు వెలగలేదు. పీడవిరగడైపోతోందన్న సంతోషం క్షణకాల ం మెరుపులా మెరిసింది. అంతలోనే వెయ్యి రెట్ల చీకటి మూసుకువచ్చింది ....

నీ అంతట నువ్వు లొంగిపోవటం - నీ మీద ఆరోపించబడిన నేరాలకు సరైన సాక్ష్యాలు లేని కారణంగా - పెద్దదోషివి చిన్న నేరస్థుడిగా మారడం ఒక్కగానొక్క సంవత్సరం నీకు శిక్షపడటం చూస్తే మాకు అనిపించింది. దేవతలకి సైతం దుర్మార్గులంటేనే పక్షపాతం అని....

ఈనాటి ప్రశ్న-ధర్మం ఎన్ని పాదాలమీద నడుస్తోందని కాదు ..

ఈ ప్రపంచం నడవటానికి యీ ధర్మా ధర్మాలు అవసరమా అని!

నువ్వు ఏదో వూళ్ళో సభలో మాట్లాడుతూ ఏమన్నావో గుర్తుందా? నీకు గుర్తుండకపోవచ్చు. నాకు గుర్తుంది. ఆ పేపరు కటింగ్ భద్రంగా దాచాను.

దేముడు, దయా, అదృష్టం, దురదృష్టం, న్యాయం, అన్యాయం-వీటిలో నాకు నమ్మకం లేదు. నిరంతర నిర్విరామ కృషి, అకుంఠిత ఆత్మవిశ్వాసం, ఉత్తమమైన లక్ష్యాలు చేరాలనే గాఢమైన కోరిక - ఈ లక్ష్యసాధనలో ఎదురయ్యే అడ్డంకులను తొలగించుకోగల నిర్దాక్షిణ్యత- యివే ఈనాటి విజయసూత్రాలు.

వినయం... వివేకం విజయసాధనాలుగా వేదకాలంలో బహుశః పనికివచ్చి వుండవచ్చు. ఈనాటి పోటాటంలో నియమం ఒకటే. ప్రత్యర్థి సమూల నాశనమే విజయ లక్ష్యం. దానికి ఏ మార్గం అవలంబించినా అది సక్రమమే,"

ఈనాటి సామాన్య ప్రజలకు ఒక మహానాయకుడు ఇచ్చిన మహత్తర సందేశం అది.

నీ లక్ష్యం చేరటానికి ఇతరుల మీద నుంచి నడిచిపోవడానికి సిద్ధంగా వుండమని

నువ్వు చేసిన హెచ్చరికి ఎందరు అమాయకులను పెడత్రోవను పెట్టించిందో మాకు తెలుసు.

ఆఫీసు పనిమీద నిన్న యీ వూరు వచ్చాను. ఒక డ్రగ్ ఇన్స్పెక్టరుని ఎవరో ఘోరంగా హత్య చేశారని తెలిసి దర్యాప్తుకు వచ్చిను.

అన్నట్టు రామం - నీ విజయపర్వంలో నువ్వు చాలామంది కూలి హంతకులని చూశి వుండవచ్చు. కాని హత్య చెయ్యబడ్డ వాళ్ళని నువ్వు చూసివుండవు. చూడవలసిన అవుసరం కూడా నీకు వుండదు.

నీ శత్రువు కసాయివాళ్ళ చేతుల్లో ముక్క ము క్కలు అయిపోతున్నప్పుడు నువ్వు అక్కడికి చాలా దూరంగా - ఆ విషయం నీకేం నిమిత్తం లేనట్టుగా పదిమంది నీలాంటి పెద్దలమధ్య అందరికీ కనబడేలాగా తిరుగుతూ వుంటావు.

నిన్నటి శవాన్ని చూశాను రామం ! శరీరం మీద ముప్పైమూడు కత్తిపోట్లు వున్నాయి. ఆవేశంతో కోపంతో కాకుండా ఆ మనిషిని అంగుళం అంగుళం చంపుకుంటూ వచ్చారు.

అంతేకాదు ఆ వ్యక్తిని సామూహికంగా మానభంగం చేసినట్టు శరీరం అంతా మండుతున్న సిగరెట్లతో కాల్చినట్టు గుర్తులున్నాయి. గుర్తుపట్టడానికి వీలులేకుండా ముఖమంతా చెక్కేసివుంది...

"ఎవరో పాపం ఆ ఆడకూతురు" అని అంత జాలిపడుతున్నావా...

అన్నింటికన్నా ఆశ్చర్యం యీ హంతుకులు అంతా మాకు చిక్కడం ... ఖంగారుపడకు వాళ్ళు నీపేరు చెప్పలేదులే, నీకూ వాడికి మధ్యనున్న మధ్యవర్తి పేరు చెప్పారు.

అన్నట్టు నీకు యీపాటికి ఇది తెలిసేవుంటుంది. హత్య చేసినవాడికన్నా హత్య చేయించిన వాడికి శిక్ష ఎక్కువని...

ఊరు పేరు లేనిరోజున ఎక్కడైనా దాక్కోవడం చాలా తేలిక- ఈనాడు అందరికి నీ నామరూపములు బాగా ఎరుకే గదా! తేలికగా గుర్తుపడతారు.

నీకు ఉరిశిక్ష వేయించడానికి తగినంత సాక్ష్యం దొరికేలాగా చెయ్యమని దైవాన్ని ప్రార్థిస్తున్నాను.

నాకు దైవం మీద నమ్మకం వుంది

అదృష్టం మీద ఆశ వుంది.

"స్వామినాథన్"

ఎవరిదో అలికిడైతే వెనక్కి తిరిగి చూశాను. ఆమనిషికి బాగా దెబ్బలు తగిలి వున్నాయి. అతను నాకు బాగా తెలుసు.

మధ్యవర్తి

నేనడుగు ముందుకు వేద్దామనుకున్నాను, ఇన్స్పెక్టరు చేతిలో తుపాకి నా గుండెలకు ఎదురుగా వుంది.

సంకెళ్ళకు చేతులు అప్పగిస్తూ నేను ఒక్క ప్రశ్న అడిగాను.

"ఆ మనిషి పేరు కమల కాదు! గదా!"